## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :113 బుధవారం, నవంబర్ 20, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## 11 నెలల పాలనలో బూతులు తప్ప నీతులు లేవు

విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు చేయాలి: హరీశ్



## గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

రేపటి నుంచి హైదరాబాద్‌లో లోక్ మంథన్
సంస్కృతి ఉట్టిపడేలా అంతర్జాతీయ సదస్సు
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



## ఏపీలో రోడ్ల నిర్వహణపై కొత్తగా ఆలోచించాను

### : సీఎం చంద్రబాబు

రోడ్ల నిర్వహణ బాధ్యతలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు!
ఉభయ గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు
బాగుందనుకుంటే ముందుకు వెళదామన్న చంద్రబాబు
లేకపోతే గుంతల రోడ్లలోనే తిరుగుదామని వ్యాఖ్యలు

ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏపీని వినూత్న విధానాలతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. తాజాగా, రాష్ట్రంలోని రోడ్ల నిర్వహణ బాధ్యతలను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అప్పగించాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీలో రోడ్ల నిర్వహణపై కొత్తగా ఆలోచించానని చెప్పారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు చేపడతామని తెలిపారు. "రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గత ఐదేళ్లు రోడ్లపై గుంతలు పెట్టడం తప్ప ఒక్క పనీ చేయలేదు. రోడ్ల కోసం రూ.850 కోట్లు మంజూరు చేశాం. ఇప్పుడిప్పుడే పనులు జరుగుతున్నాయి. జనవరిలో

(మిగతా 2వ పేజీలో)

## చివరి రక్తపు బొట్టు వరకు ప్రజా సంక్షేమం కోసమే

### సీఎం రేవంత్



వరంగల్ ను హైదరాబాద్ కు ధీటుగా తీర్చి దిద్దాలని.. ప్రపంచం మొత్తం వరంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హనుమకొండ లోని ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఉక్కు మహిళ ఇందిరమ్మ 107వ జయంతి సందర్భంగా వారికి నివాళులు, ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితం చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని మహిళలందరూ తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, సోనియమ్మ ఆశీర్వాదంతో తాను ముఖ్యమంత్రి అయ్యానన్నారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకుంటాం. టాటా బిర్లాలను తలదన్నేల ఆడబిడ్డలను వ్యాపారస్తులుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దబోతోంది. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు రూ.6 వేల కోట్లు కేటాయించాం. వరంగల్ లో అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్లే. వరగంల్ ను అభివృద్ధి చేసే వరకు నిద్రపోయేది లేదు. పక్క రాష్ట్రాలలో ఎక్కడ చూసినా ఎయిర్ పోర్టులు కనిపిస్తున్నాయని, మన తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్క ఎయిర్ పోర్టు హైదరాబాద్ లో ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా

(మిగతా 2వ పేజీలో)

## రైతుల భూమి బీఆర్ఎస్ నేతల పాలు

హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాలు గుంజుకున్న బీఆర్ఎస్
భూ సేకరణ బాధితుల గురించి ఇప్పుడు మొసలికన్నీరు
అందరికీ సమానావకాశాల కోసమే సర్వే: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంపిణీ చేసిన భూములను బీఆర్ఎస్ పాలనలో బలవంతంగా గుంజుకొని అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. అలాంటి దుర్మార్గులు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 24 లక్షల ఎకరాల భూమిని రైతులకు పంచిందని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు అందులో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రైతుల నుంచి 10 వేల ఎకరాల

(మిగతా 2వ పేజీలో)

## రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు శాసనమండలి సమావేశాలకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలకు రంగుల అంశంపై మండలిలో ఆయన సమాధానమిచ్చారు. గతంలో సచివాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు రూ.101.81 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. రంగులు వేసేందుకు రూ.49.8 కోట్లు... రంగులు తొలగించేందుకు 52.73 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించి నిర్దేశిత రంగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

### కామన్ డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు

గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను

(మిగతా 2వ పేజీలో)



మండలి సమావేశాలకు హాజరైన పవన్
సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.101 కోట్లు అని వెల్లడి
హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించారని వివరణ

# చివరి రక్తపు బొట్టు వరకు ప్రజా సంక్షేమం కోసమే

నాలుగు ఎయిర్ పోర్టులను ఏర్పాటు చేసేంతవరకు నిరంతర కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం సైతం ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఎవరు అడ్డుపడినా సహించే ప్రసక్తే లేదని సీఎం హెచ్చరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పూర్తి చేసుకుందని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పటికే తాము ఇచ్చిన హామీలను నెరవేర్చామని, నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా నోటిఫికేషన్స్ కూడా విడుదల చేసి పలు పోస్టులను భర్తీ చేశామన్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా చివరి రక్తపు బొట్టు వరకు తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమం కోసమే కేటాయిస్తానంటూ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీలో రోడ్ల నిర్వహణపై కొత్తగా ఆలోచించాను

సంక్రాంతి పండుగకు మన రాష్ట్రానికి వచ్చిన వాళ్లు చూసి ఆశ్చర్యపోయేలా రహదారులను మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ మేరకు ఒక దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. అయినాగానీ సమస్యలు ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యేలు కూడా వినూత్నమైన ఆలోచనలు ఉంటే పంచుకోవాలి. ఇప్పుడు మన దగ్గర డబ్బులు లేవు కానీ, ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మార్చుతుంది. ఇప్పుడు రోడ్ల నిర్వహణ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అప్పగించాలన్న ఆలోచన కూడా అటువంటిదే. నేషనల్ హైవేలకు టెండర్లు పిలిచినట్టుగా... ఉభయ గోదావరి జిల్లాల్లో రోడ్ల నిర్వహణను బాగా పనిచేసే ఏజెన్సీలకు అప్పగిస్తాం. ఈ విధానం ఎలా ఉంటుందంటే... గ్రామం నుంచి మండలం వరకు ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మండల పరిధి దాటితే టోల్ ఫీజు ఉంటుంది. అది కూడా... కార్లు, లారీలు, బస్సుల వంటి వాహనాలకే టోల్ ఫీజు ఉంటుంది. బైకులు, స్కూటర్లు, ట్రాక్టర్లు, ఆటోలకు టోల్ ఫీజు ఉండదు. దీనివల్ల కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఆ డబ్బును వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ విధానం బాగుందని రిపోర్టు వస్తే... ప్రజాప్రతినిధులు దానిపై ప్రజలను ఒప్పించగలగాలి. అప్పుడు ఆ విధానాన్ని మరింత ముందుకు తీసుకెళదాం. అలాకాకుండా, ఈ విధానం బాగాలేదనుకుంటే... మనం మళ్లీ గుంతల రోడ్లలోనే తిరుగుదామనుకుంటే నాకేం అభ్యంతరం లేదు" అంటూ చంద్రబాబు నేడు అసెంబ్లీలో సభ్యులను ఉద్దేశించి వివరించారు.

# 11 నెలల పాలనలో బూతులు తప్ప నీతులు లేవు

**విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు చేయాలి: హరీశ్‌రావు**

హైదరాబాద్: చేతకాని వాడికి మాటలెక్కువ. చేవలేనోడికి బూతులు ఎక్కువ అనే రీతిలో సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వరంగల్ వేదికగా రేవంత్ చేసిన వ్యాఖ్యలపట్ల ఆయన 'ఎక్స్'వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. '11 నెలల పాలనలో సీఎం నోటి వెంట బూతులు తప్ప నీతులు రాలేదు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని 11 నెలల్లో చేసింది చెప్పుకోవడానికి లేక పిచ్చి మాటలు వదిలిండు. అశోక్ నగర్ నుంచి లగచర్ల దాకా, రైతుల నుంచి లంబాడీల బిడ్డల దాకా ఆయన చేసిన ఘోరాలు సమసిపోవు'అని హరీశ్ వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపం పోదు. తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవు. నీ వదరుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదు'అని పేర్కొన్నారు. కాంగ్రెస్ జరపాల్సింది అపజయోత్సవాలు నిర్వహించాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ కవులకు అవమానం: కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఏటా ఇచ్చే పురస్కారాన్ని కవి, రచయిత నలిమెల భాస్కర్‌కు ప్రదానం చేయకపోవడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. 2024 సంవత్సరానికి గాను నలిమెల భాస్కర్‌కు ప్రభుత్వం కాళోజీ సాహితీ పురస్కారాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కాళోజీ జయంతి సందర్భంగా సాహితీవేత్తలకు పురస్కారాలు అందజేసి గౌరవించే సంస్కృతిని ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా విస్మరించి కవులను అవమానించిందన్నారు.

# రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్

కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఓపెన్ ఛాలెంజ్




నిజామాబాద్‌జిల్లా:రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోసే పనిలో ఉన్నాడని మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం(నవంబర్19) నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రశాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'త్వరలో కాంగ్రెస్ పార్టీ సీఎం పదవి నుంచి రేవంత్ రెడ్డిని తొలగించటం ఖాయం. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా.రుణమాఫీ,రైతు బంధు,వడ్ల బోనస్ మీరు ఇచ్చారని ప్రజలు చెప్తే నేను రాజీనామా చేస్తాను. ఇవ్వలేదు అని ప్రజలు చెప్తే నువ్వు నీ పీసీసీ పదవికి రాజీనామా చేస్తావా? పీసీసీ పదవి రాగానే మహేష్‌గౌడ్ నిషాలో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ క్లోజ్ అవుతుందని అవాకులు చవాకులు పేలుతున్నారు.11నెలల కాలంలో కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి తప్పులు కప్పిపుచ్చుకునేందుకు చిల్లర ఆరోపణలు చేస్తున్నారు. మా పార్టీ సంగతి వదిలేసి మీ పార్టీ లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలపై దృష్టి పెట్టండి. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నేతలు రిబ్బన్‌లు కట్ చేస్తున్నారు. ఏం ముఖం పెట్టుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తారు.సామాన్య ప్రజలతో తిట్లు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సైతం పచ్చి అబద్ధాలు చెప్తున్నారు.మహారాష్ట్రలో తెలంగాణ పరువు తీస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.ఇపుడు అదే వరంగల్ లో విజయోత్సవాలా'అని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు.


# డాక్టర్ వై ఎస్ ఆర్ ఉద్యాన యూనివర్సిటీలో..! ఇంచార్జి విసి ఇష్టారాజ్యం!!


**అడ్డగోలు నియామకాలు & పదోన్నతులు..!! యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే పద్దతి...!!**


**వి సి నచ్చితే ప్రమోషన్ లు..!! లేనియెడల అటినెన్స్ రిజిస్టర్ లో కూడా పేరు ఉండదు...??**












అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 18 జనసముద్రం న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయితీ డాక్టర్ వై ఎస్ ఆర్ ఉద్యాన యూనివర్సిటీలో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి, తన ఇష్టానుసారం ఉద్యోగ నియామకాలు ఉద్యోగులను ఒక హోదా నుండి మరొక హోదాకి బదిలీ చేస్తున్నాడు.. వివరాల్లోకి వెళితే:- 2017 వ సంవత్సరంలో అప్పటి వైస్ ఛాన్సలర్ ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు. తాత్కాలిక ప్రాతిపదికన స్పష్టమైన మార్గదర్శకాలతో నియమించారు, వారి నెలవారి జీతం నుండి ఈపీఎఫ్ కూడా కట్టడం జరిగింది. అలానే వారికి ఎలాంటి సర్వీస్ రిజిస్టర్లు తెరవలేదు. వారిని పూర్తిగా తత్కాలిక ఉద్యోగులుగా పరిగణించడం జరిగింది, వారి నియామక ప్రక్రియ ఏమాత్రం ము రెగ్యులర్ ఉద్యోగుల ప్రక్రియ లాగా జరగలేదు.. కానీ 2019 సంవత్సరంలో డాక్టర్ గోపాల్ రిజిస్ట్రార్ అయిన వెంటనే నామమాత్రపు కమిటీ వేసి ఆ ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లను మార్గదర్శకాలకు పూర్తి విరుద్ధంగా రెగ్యులరైస్ చేసేసాడు. ఒకవేళ ఆ ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్ల నియామక ప్రక్రియ రెగ్యులర్ ఉద్యోగ నియమక ప్రక్రియ లాగా జరిగి ఉంటే వారిని రెగ్యులరైజ్ చేయడానికి కమిటీ వేయవలసిన అవసరం ఏమి వచ్చింది అలాగే చేరిన తేదీ నుండి వారి జీతము నుండి ఈపీఎఫ్ కట్టాల్సిన అవసరం ఏముందని అనేకమంది ఉద్యోగులు చర్చించుకుంటున్నారు ఈ టెక్నికల్ అసిస్టెంట్లు వాళ్ళు గతంలో గోపాల్ దగ్గర పని చేసిన వాళ్లే.. అలాగే గోపాల్ ఇంచార్జి వి సి కాగానే అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్( ఏ ఈ ఓ)గా కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో చేస్తున్న ఉద్యోగ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ప్రభుత్వం నుండి స్పష్టత తీసుకోకుండా.. జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ గా కన్వెర్ట్ చేసి తన స్వంత ప్రదేశమైన తిరుపతికి బదిలీ చేసాడు... అంతేగాక ఇలాంటి నియామకాలు మరియు బదిలీలలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు ఉద్యోగుల నుండి అనేక విమర్శలు వస్తున్నాయి...

**మిగిలిన వివరాలు మరుసటి రోజున సంచికలో వేయబడును అంతవరకు వేచి చూద్దాం...**

# గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

## రేపటి నుంచి హైదరాబాద్‌లో లోక్ మంథన్ సంస్కృతి ఉట్టిపడేలా అంతర్జాతీయ సదస్సు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గిరిజన వర్గాన్ని విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక పరంగా అభివృద్ధి చేయడం అందరి బాధ్యత అని.. వారి కళలు, సంప్రదాయాన్ని ప్రోత్సహించడం దిశగా లోకమంథన్ నిరంతరం పనిచేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా హైదరాబాద్‌లో లోక్‌మంథన్-2024 పేరుతో అంతర్జాతీయ సదస్సు, సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. శిల్ప కళా వేదికగా ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే ఎగ్జిబిషన్, కల్చరల్ ఫెస్టివల్‌ను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. 22న వివిధ దేశాల ప్రతినిధులతో మేధోమథనం కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. భారత్‌తో పాటు వివిధ దేశాల నుంచి పలు రంగాల ప్రతినిధులు లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దేశ నిర్మాణంలో సమాజం పాత్ర, ఆత్మనిర్భరత సాధించేందుకు చేయాల్సిన కృషి తదితర అంశాలపై ఇందులో చర్చ జరుగుతుందని తెలిపారు.

**మతపరమైన రిజర్వేషన్లకు స్థానం లేదు..**

రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు స్థానం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. మతపరమైన రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు పరిధిలోనిది అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ.. అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో రిజర్వేషన్లను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడటం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు. టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి స్వాగతించారు. మందిరంలో హిందువులు మాత్రమే పనిచేయాలనే నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వచ్చే నెల 1 నుంచి 5 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ 1న చార్జ్‌షీట్ విడుదల చేయనుంది.

# రైతుల భూమి బీఆర్ఎస్ నేతల పాలు



భూమిని బలవంతంగా లాక్కొని అమ్ముకొన్నారని ఆరోపించారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన నెక్లెస్‌రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సేకరణ చట్టం ప్రకారమే రైతుల నుంచి అభివృద్ధికి అవసరమైన భూములు తీసుకుంటామని, బలవంతంగా తీసుకోబోమని స్పష్టంచేశారు. లగచర్లలో అధికారులపై దాడి చేయించింది బీఆర్‌ఎస్ పార్టీయేనని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా బీజేపీ ప్రజలను మోసగించిందని విమర్శించారు. సొంత స్థలం ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇచ్చే అంశంపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సమానావకాశాల కోసమే సర్వే..: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకే ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నదని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏటా రూ. 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని చెప్పారు. దేశాన్ని విభజించి, అస్థిరపరిచి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నవారు ఇందిరాగాంధీ గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అలాంటివారితో దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని అన్నారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి గీతారెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, చరణ్ యాదవ్, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంతో ఏ ప్రయోజనం లేదు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

గన్‌పౌడ్రీ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరిగిందనటం అవాస్తవమని పేర్కొన్నారు. కాళేశ్వరంతో సంబంధం లేకుండానే రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుందని ఆనాడే చెప్పామని, ఇప్పుడు అదే నిజమైందని పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆయన పలువురికి ఇందిరాగాంధీ వ్యవసాయ ప్రతిభా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో మొదటిసారి తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. వ్యవసాయ రుణాల మాఫీ కింద రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశామని వెల్లడించారు. వ్యవసాయరంగ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇందిరాగాంధీపై ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జయరాం, పర్సనల్ పిఏ. నిఖిల్ పుట్టినరోజు వేడుకలు



జన సముద్రం న్యూస్ నవంబర్ 19 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం,పర్సనల్ పీఏ నిఖిల్ పుట్టినరోజు వేడుకలను గుమ్మనూరు జయరాం, ఆధ్వర్యంలో మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం, నిఖిల్ చేత కేక్ కట్ చేయించి తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## మాచర్ల పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక క్యాంపులు : మున్సిపల్ కమిషనర్



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 19.

మాచర్ల పురపాలక సంఘం నందు ఆధార్ ప్రత్యేక క్యాంపులు 19- 11- 2024 నుండి 22- 11- 2024 వరకు సెరిన్ కాలనీ సచివాలయం మరియు అక్బర్ కాలనీ సచివాలయం లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడును. కావున ప్రజలందరూ కూడా ఆధార్ రఘుసంబంధిత సేవలను ఉపయోగించుకొనవలసినదిగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ హై స్కూల్ లో బంగారు వారోత్సవాలు.

జనసముద్రం న్యూస్ నవంబర్ 19 పుల్లలచెరువు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం బంగారు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ శివలక్ష్మి, కెవి సుబ్బమ్మ, లు మాట్లాడుతూ మా కలలు,, మా స్వప్నాలు అనే కార్యక్రమం పై విద్యార్థిని, విద్యార్థులకు, అవగాహన కల్పించారు బాల, బాలికలకు విద్యా యొక్క ప్రాముఖ్యతను, వారి బాల్యం సంతోషంగా జరగాలని, ఎటువంటి హింసలు గురికాకుండా వారి భవిష్యత్తులో వారి కలలు సాధించుకోవాలని, ఉన్నత శిఖరాలను అదిరో హించాలని బాలల హక్కులను, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ శివలక్ష్మి, కెవి సుబ్బమ్మ, ఎం ఈ ఓ ఇందిరా ప్రసాద్, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఎన్జీవో సార్ట్ సంస్థ సభ్యులు ధర్మానాయక్, శశి కుమార్, మరియా బాబు, మహాలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

# వడ్డెర్లకిచ్చిన ఎస్టీ హామీని నెరవేర్చాలి

### అసెంబ్లీలో ప్రస్తావించిన పల్లె.సింధూరరెడ్డి

### ధన్యవాదాలు తెలిపిన ఎ.పి.వి.ఎమ్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం



రాయచోటి – జనసముద్రం దినపత్రిక నవంబర్,19

అసెంబ్లీ సమావేశాల్లో భాగం గా ఏడవరోజైన నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి శాసనస భ్యురాలు పల్లె.సింధూరరెడ్డి మాట్లా డుతూ గత ఎన్నికల ప్రచార సమ యంలో ముఖ్యమంత్రి ఒడ్డెర్లకిచ్చిన ఎస్టీ హామీ లేవనెత్తడంపై ఏ.పీ వడ్డెర మేధావులఫోరం రాష్ట్ర కన్వీ నర్ కె.జీవానందం సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒడ్డెరజాతి ఐకాన్ తొలితరం స్వాతంత్ర సమర యోధుడు ఒడ్డే ఓబన్న జన్మది నాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రక టిం చాలని కోరడాన్ని ఆయన అభినందించారు. గతంలో బీ.సీ గర్జన సభలో ఒకే వేదికపై పవన్ కళ్యాణ్ చంద్ర బాబు నాయుడు మాట్లాడుతూ బండలు కొట్టు కుంటూ మట్టిపనిచేస్తూ దుర్భర జీవితాలను గడుపుతున్న ఒడ్డెరల ఎస్టీ హోదా కలను అధికారం వచ్చిన వెంటనే నెరవేరుస్తామన్న హామీని నెరవేర్చాలని ఆమె శాసన సభవేదికగా సభాపతి ద్వారా ప్రభు త్వాన్ని కోరారు. ఈసందర్భంగా ఆయన తమజాతికి జరుగుతున్న మరో నిర్లక్ష్యాన్ని చిన్నచూపునూ యువఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తూ ఇప్పటివరకు మూడు దఫాలుగా విడుదల చేసిన నామినేటెడ్ పద వుల్లో వడ్డెర్లకు ఒక్కటి కూడా కేటాయించకపోవడంపై కూడా శాసనసభలో ప్రస్తావించి తమకు న్యాయం చేయాలని వడ్డెరలు ఈ విషయమై చాలా అసంతృప్తితో ఉన్నారని అన్నారు.



## ఛలో యడవల్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : BSP జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు యాదవ్

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 19.

బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బక్క పరంజ్యోతి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ జై పూర్ణచంద్రరావు ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గంలోని దళిత రైతుల దగ్గర నుండి అక్రమ తీసుకొచ్చి సొసైటీలను రద్దు చేసి వారి దగ్గర తీసుకున్న భూములను వెంటనే వారికి తిరిగి ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23 వ తారీఖున అదే గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి శ్రీ జై.పూర్ణచంద్ర రావు ప్రసంగిస్తారని అన్ని నియోజకవర్గాల నుండి ఎడవల్లి గ్రామం తరలిరావాలనిరాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు, కటారి రామకృష్ణ, కటారి వెంకట రామాంజి, అనిల్ కుమార్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# శక్తి టీం మహిళలకు చిన్నారులకు అభయ హస్తం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.19.గుడివాడలో చురుకుగా టూ టౌన్ శక్తి టీం గుడివాడ పట్టణంలో ఉమెన్స్ కళాశాలు,పాఠశాలలు, బస్ స్టాండ్ సెంటర్లో శక్తి టీం ప్రత్యేక గస్తీ నిర్వహనలు ఆటోలు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసే విద్యార్థినిలకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు విద్యార్థినుల యొక్క తల్లిదండ్రులకు కొండంత ధైర్యంగా గుడివాడ టౌన్ శక్తి టీం కృష్ణాజిల్లా ఎస్పీ పి.గంగాధర్ రావు ఉత్తర్వులు మేరకు గుడివాడ టూ టౌన్ సి.ఐ చిన్ని.నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో గుడివాడ పలు కళాశాలలు పాఠశాలల్లో అవగాహన సదస్సులు మహిళకు చిన్నారులకు ఏ చిన్న ఇబ్బంది అనిపించిన 112 డయల్ చేస్తే వెంటనే చర్యలు...గుడివాడ పలు సెంటర్లో రహస్య కెమెరాలతో 24౹7 పర్యవేక్షణ కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు ఉత్తర్వులు మేరకు టూ టౌన్ సి.ఐ చిన్ని నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారుల విద్యార్థినుల మహిళల భద్రతకు మరియు వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేయగా ప్రతి రోజు శక్తి టీమ్ లోని మహిళా పోలీస్ సిబ్బంది కాలేజీలు పాఠశాలలు బస్టాండ్లు రైల్వే స్టేషన్లు మరియు ఇతర పబ్లిక్ ప్లేసెస్‌లో నిరంతరం గస్తీ కాస్తూ ఉండటమే కాకుండా అనైతిక, అసభ్య ప్రవర్తనలను నియంత్రించడంలో ముందంజలో ఉంటారు. ఈవ్-టీజింగ్ ర్యాగింగ్ మరియు ఆకతాయి చర్యలను కట్టడి చేసేందుకు శక్తి టీమ్స్ ఎల్లవేళలా కృషి చేస్తాయి. డయల్ 112 (టోల్ ఫ్రీ నెంబర్) ద్వారా ఏదైనా ఫిర్యాదు అందితే శక్తి టీమ్స్ ఫిర్యాదు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని తక్షణం తగిన చర్యలు తీసుకుంటారు. ఇది మహిళలలో భద్రతపట్ల నమ్మకాన్ని పెంపొందించి, తక్షణ సహాయం అందించే ప్రయత్నంలో మరింత ముందడుగు వేస్తోంది. మహిళల భద్రతకే కాకుండా శక్తి టీమ్స్ మహిళలు మరియు బాలికలలో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు,కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా లైంగిక వేధింపులు, ఆత్మరక్షణ పద్ధతులు, మరియు చట్టపరమైన హక్కుల గురించి వారికీ వివరించడం ద్వారా మహిళల్లో ధైర్యాన్ని,ఆత్మ విశ్వాసాన్ని పెంచడం జరుగుతుంది.కె.టి.ఆర్ ఉమెన్స్ కళాశాల నందు పలు అంశాలపై గుడివాడ టూ టౌన్ ఎస్.ఐ జాస్మిన్ శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు




## ఇందిరాగాంధీ 107వ పుట్టినరోజు..!! ఘనంగా జరిపిన కాంగ్రెస్ నాయకురాలు గోశాల దేవి

### రైల్వే కోడూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో.. రోగులకు పండ్లు, బ్రెడ్, పంచి పెట్టడం జరిగినది..

### రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు, ఏ కష్టం వచ్చినా. అందుబాటులో ఉంటాను అంటున్న గోశాల దేవి



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 19 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం. స్వర్గీయ ఇందిరా గాంధీ107. వ. జయంతి. జన్మదినం శుభ సందర్భంగా కోడూరు గవర్నమెంట్ హాస్పిటల్లో కాంగ్రెపార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి. గోశాల దేవి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ శాంతయ్య డాక్టర్. సాయి కుమార్ చేతుల మీదగా రోగులకు.పళ్ళు. బ్రెడ్లు లు పంచి పెట్టారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యక. లౌకిక పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి. 7. సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలుగా సేవలు అందించి పార్టీని పటిష్టం విస్తృతస్థాయి చేశారు. 16. సంవత్సరాలు మొదటి మహిళ ప్రధానిగా సేవలందించారు. బ్యాంకీలు జాతీయకరణ. హరిత విప్లవం పేదలకు 3. సెంట్లు ఇళ్ల స్థలాలు. 3. ఎకరాలు భూములు పంపిణీ ద్వాక్రా పథకం అమలు మళ్లీ ఇందరమ్మ రాజ్యం ప్రతి కుటుంబానికి రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని.అటు కేంద్రంలో .2029 శ్రీమతి రాహుల్ గాంధీ గారు ప్రధాని అవుతారని. ఇటు రాష్ట్రములో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు తగిన ప్రతి ఒక్కరం అంకిత భావంతో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వే కోడూరు నాయకులు గుంటూరు బ్రహ్మయ్య. పుల్లంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు సినిమాల రవి మొదలగు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది..

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

### అపార్ ఐడి, హౌసింగ్ జియో ట్యాగింగ్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ లింక్ పనుల్లో పురోగతి సాధించాలి

### ఆధార్ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



గాలివీడు, జనసముద్రం న్యూస్ చిన్నమండెం- నవంబరు 19:ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి కార్యాలయం మరియు పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం గాలివీడు, చిన్నమండెం ఎంపీడీఓ కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో... సీఎమ్ఓ పీజీఆర్ఎస్ దరఖాస్తులు, రెవిన్యూ సేవలల్లో భాగంగా మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, ఎన్ సిపిఐ బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సీఎంఓ మరియు పిజిఆర్ఎస్ లో అందిన పిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలి. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిష్పక్షపాతంగా విచారణ చేసి పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా మరియు దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయిల్లో గృహ నిర్మాణం ప్రగతిపై సమీక్షించి, లబ్ధిదారులను చైతన్యపరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. అలాగే రీచ్‌ల నుంచి ఇసుకను ఏ వ్యక్తి కూడా యంత్రాలు వినియోగించవద్దని, దీనిపై తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని తహశీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఇసుకను యంత్రాలతో తోడడం, టిప్పర్లతో తరలించడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదరు యంత్రాలు, జేసీబీలను సీజ్ చేసి జరిమానాలు విధించాలన్నారు. విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్‌కు సంబంధించి పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వీఆర్వో మరియు పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ మరియు స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలి. పనిని వేగవంతం చేయడానికి పాఠశాలలు మరియు కళాశాలల నుండి అపార్ పూర్తి చేయని డేటాను పొంది ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో... అలాంటివారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలి. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలి. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ విద్యార్థి లేదా తల్లిదండ్రులు అపార్ ఐడి లేదా ఆధార్ దిద్దుబాట్లు పొందడంలో లేదా ఏ రకమైన సర్టిఫికేట్‌లను పొందడంలో ఇబ్బంది పడకూడదని సూచించారు. తహశీల్దార్, ఎంపిడిఓ, డిటిలు ప్రతిరోజూ ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న పల్లె పండుగ పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి పనులు నాణ్యతగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. సర్వే రాళ్లపై బొమ్మలు, చిత్రాలు త్వరితగతిన తొలగించండి రీ సర్వేలో భాగంగా... గత ప్రభుత్వ హయాంలో సరిహద్దు, సర్వే రాళ్లపై ఉన్న చిత్రాలను, అక్షరాలను పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గాలివీడు మండలంలోని ప్యారంపల్లి గ్రామంలో సర్వే రాళ్ల పై అక్షరాలు, బొమ్మలు చెరిపి వేసే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మొత్తం మండలంలో ఎన్ని సర్వే రాళ్లు ఉన్నాయి, ఎంత శాతం పని పూర్తయిందని కలెక్టర్ ప్రశ్నించగా... ప్యారంపల్లి, ఎగువ గొట్టివీడు, గుండ్ల చెరువు ఈ మూడు గ్రామాల్లో 5600 సర్వే రాళ్లు ఉన్నాయని, ఒక రోజుకు దాదాపు 100 సర్వే రాళ్లపై చిత్రాలు, అక్షరాలు చెరిపి వేయడం జరుగుతోందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. చట్ట ప్రకారం భూ సమస్యలను పరిష్కరించండి గాలివీడు వన్ మండల పరిధిలోని ఫకీర్రెడ్డిగారి పల్లి సర్వే నెంబరు 1051లో దారి సమస్యకు సంబంధించి పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తు పరిష్కారం అంశంలో.... క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పర్యటించి అర్జీదారులతో మాట్లాడారు. దరఖాస్తుకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి విచారణ చేశారా లేదా, సమస్య ఏమిటి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను గురించి అర్జీదారులు మరియు అధికారులతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారి సమస్యకు సంబంధించి రెవిన్యూ మ్యాపులను పరిశీలించారు. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పట్టా భూమి నుంచి కాకుండా రికార్డుల మేరకు పాత దారి చూపించి సమస్య పరిష్కారం చేయాలని సూచించారు. మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా విచారణ చేసి నాణ్యతగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తాసిల్దార్ మరియు రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ కేంద్రాల్లో ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలుఆధార్ కేంద్రాల్లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువ ఫీజు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధార్ కేంద్ర నిర్వాహకులకు సూచించారు. మంగళవారం చిన్నమండెం మండల పర్యటనలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న మీసేవ ఆధార్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక రోజుకు ఎంత మందికి సేవలు అందిస్తున్నారు, ఎలాంటి సేవలు అందిస్తున్నారని కేంద్ర నిర్వహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న అర్జీదారులతో ఏ సమస్యపై వచ్చారు, ఒక్కొక్క సమస్యపై ఆధార్లో మార్పులకు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారని అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు ఆధార్ కేంద్రం నిర్వాహకులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా సీసీ, బీటీ రోడ్లను వేగవంతంగా పూర్తి చేయాలిపల్లె పండుగలో భాగంగా... వండాడి గ్రామపంచాయతీ తూర్పు పల్లె హరిజనవాడలో 280 మీటర్లు, 3 మీటర్ల వెడల్పుతో రూ. 10లక్షలు అంచనాతో నిర్మించిన సిసి రోడ్డును కలెక్టర్ పరిశీలించారు. అలాగే గొర్ల ముదివేడు నుంచి వండాడి గ్రామం వరకు 1.6 కిమీల మేర రూ.కోటి అంచనా ఖర్చుతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు ను నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణ నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదని పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పీడి సత్యనారాయణ, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, వీఆర్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎంఈఓ లు, ఏపీడీలు, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దొంగలకు రిమాండ్ : ఎస్ఐ సమందర్ వలి



జనసముద్రం న్యూస్, నవంబర్ 19.

పల్నాడు జిల్లా మండలంలోని మండాది, ఎర్రబాలెం, గుండ్లపాడు, రచ్చుమల్లపాడు, మాచర్ల టౌన్, మాచర్ల రూరల్, రెంటచింతల, కారంపూడి మరియు ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు గ్రామాల్లో పొలాల్లో ఉన్న వ్యవసాయానికి ఉపయోగించే 25కెవి, 16కెవి వోల్టేజీ 19ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ల పై భాగమును తొలగించి అందులోని రాగి వైరును దొంగిలించినారు. ఈ కేసుల్లో నిందితులైన మాచర్ల పట్టణానికి చెందిన మేదర నాగరాజు, జెల్లి రాజు, తమ్మిశెట్టి కిషోర్ లను స్టేషన్ పోలీసులు అదుపులోకి తీసుకోవటం జరిగింది. వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ సమందర్ వలి తెలిపారు. గతంలో కూడా వీళ్ళు మాచర్ల రూరల్, మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాలలోని పలు చోట్ల ట్రాన్స్ఫార్మర్ చోరీ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరు దొంగిలించిన రాగి వైరు 260 కేజీలు కాగా, వాటి విలువ 3,12,000 రూ.లు ఉంటుందన్నారు.



## రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నిర్మలాదేవి.

### ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రదర్శన.

పుల్లల చెరువు,నవంబర్ 19 జనసముద్రం న్యూస్.మిర్చి లో కొమ్మ తెగులు తట్టుకోవడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.మండలంలోని పుల్లల చెరువు,గంగవరం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం జరిగింది.2 కేజీల సీతాఫలం ఆకులు,ఒక కేజీ కలబంద ఆకును తీసుకొని,వీటిని మెత్తగా నూరి ఆవుపంచకంలోరెండు రోజులపాటు ఉంచి దీనిని ఒక ఏకరంలో స్ప్రే చేయాలని ఏవో నిర్మలాదేవి అన్నారు.సప్తదా ధ్యాంకురా కషాయం తో మిరప పంటలో తెల్లకాయ రాకుండానివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వివిఎ లు బ్రహ్మయ్య,కృష్ణానాయక్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భూలక్ష్మి,యోగి లక్ష్మీ పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణ నాణ్యత లో రాజీపడని దేశావత్

### గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నావంతు కృషి చేస్తా : దేశావత్ మల్లయ్య



జనసముద్రంన్యూస్, నవంబర్ 19, మాచర్ల నియోజకవర్గం.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలకు దగ్గర లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం లో అవినీతికి తావు లేకుండా 8అంగుళాల మందంతో సరియైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ గ్రామ పెద్దలు మరియు వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ నిర్మించుట జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ సీసీ రోడ్ల ను మా గ్రామానికి కేటాయించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత ఎక్కడ కూడా అలజడులు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. అలాగే ఎన్డీయే కూటమి అంటే చంద్రబాబు నాయుడు అని, అభివృద్ధి అంటే సియం చంద్రబాబు నాయుడు అని, అటు అమరావతి రాజధాని నిర్మాణం జరగాలన్న, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్న, వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం జరగాలన్నా చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాతలావత్ అంజి నాయక్, కాంగ్లాదేశ్ సూర్య నాయక్, మూడావత్ సకురు నాయక్ పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి స్మృతి కి ఘన నివాళులు : గంధం మల్లయ్య



జనసముద్రంన్యూస్, నవంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని వారిపై తిరుగుబాటు చేసిన శూరురాలు, ధీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి స్మృతి కి వెల్దుర్తి మండల జనసేన అధ్యక్షులు గంధం మల్లయ్య ఘనంగా నివాళులు అర్పించారు.



## ఎస్సీ సెల్ కారంపూడి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో సాతులూరి కుమార్ కి సన్మానం

జనసముద్రంన్యూస్, నవంబర్ 19, పల్నాడు జిల్లా, కారంపూడి.

ఎస్సీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు సాతులూరు కుమార్ అన్న నీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్తించి మాదిగ కార్పొరేషన్ లో ఉన్నతమైన (డైరెక్టర్)పదవి ఇచ్చినందుకు మా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అలాగే ప్రమాణ స్వీకారం పూర్తిచేసుకుని తిరిగి కారంపూడి వచ్చిన సందర్భంగా కారంపూడి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాల్వ పేరయ్య ఆధ్వర్యంలో చిన్న సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరయ్య తో పాటు ఎస్సీ సెల్ నాయకులు దారివేముల దాస్, కాల్వ రవి, పగిడి కోటయ్య, పాలెపోగు. బాబు (జనసేన), కోట. మరియదాస్(ఆర్ఎంపీ) మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# తపాల శాఖలో జీతాలిస్తలేరు

(జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధిబికరీంనగర్ నవంబర్ 19)

భారతీయ తపాల శాఖలో గ్రామీణ డాక్ సేవకులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందిపడుతు న్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవకులు వందల సంఖ్యలో పనిచేస్తున్నారు. వీరు తపాలా పనులన్నీ చక్క బెడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లాలో సబ్స్టిట్యూట్ డాక్ సేవకుల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. వారి ఏళ్లుగా జీతాలు అందడం లేదు. గ్రామీణ డాక్ సేవకులు సబ్ పోస్టాఫీసుల నుంచి ఉత్తరాలు, పార్సిల్సు, మనీఆర్డర్లు, మెగజైన్‌లు, స్టేషనరీలను బట్వాడా చేస్తుంటారు. వీరికి నెలకు 14 వేల రూపాయలు అందించాల్సి ఉంది.నిత్యం సబ్ పోస్టాఫీసుల నుంచి ఉత్తరాలను బట్వాడాచేయడానికి ద్విచక్ర వాహనాల్లో వంద నుంచి రెండు వందల వరకు పెట్రోల్‌కు ఖర్చు అవుతుందని డాక్ సేవకులు అంటున్నారు. అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ సూపరిండెంట్, పోస్టు మాస్టర్ జనరల్ దృష్టికి తీసుకు వెళ్లినా తమ సమస్యలుపరి ష్కారంకావడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన వేతనాలు అందించి ఆదుకోవాలని గ్రామీణ




డాక్ సేవకులు వేడుకుంటున్నారు. నిత్యం ఉత్తరాల బట్వాడా కోసం పెట్రోల్ ఖర్చుల కోసం అప్పులు చేస్తున్నాం. తక్కువ జీతాలు ఉన్నా సర్దుకుపోయి పని చేస్తున్నాం. అవీ సక్రమంగా ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారింది. జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మా సమస్యకు పరిష్కారం చూపించాలి అని వేడుకుంటున్నారు

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశానికి ఎన్నో సేవలు చేశారని, దేశం అభివృద్ధి చెందడంతో ఆమె పాత్ర ఎంతో వుందన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని, గారిబి హటావో నినాదంతో పేదరికాన్ని పారద్రోలడానికి కృషి చేసిందని,హరిత విప్లవం,20 సూత్రాల పథకం వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్ని దేశం ఆర్థికంగా బలంగా రూపొందే విధంగా ఇందిరా గాంధీ కృషి చేశారని, ఇంత చేసిన ఆమె అంగరక్షకులు చేతిలో మరణించడం దేశాన్ని చికటిలోకి నెట్టివేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇందిరా గాంధీ దేశమంతా పర్యటించి గరిబి హటావో అనే నినాదంతో ఏవిందగా ముందుకు వెళ్ళాలన్నారు.



ఇందిరా గాంధీ సేవలు ప్రజలు ఎన్నటికి గుర్తుపెట్టుకుంటారని జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయకులు ఎం.ఏ ఖలీల్, కృష్ణ నాయక్, అబ్దుల్ ఖాదర్, వస్పూల శ్రీశైలం, దశరథం, ష్రఫ్ఫుద్దీన్, ఖాదర్ ఖాద్రి, అప్పం శీను, గాజుల సురేష్, దేవరశెట్టి మహేష్, శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పూల శ్రీకాంత్, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, హరిలాల్, కుమార్ గౌడ్, రఫీ, జహంగీర్, శ్రీను నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

### మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించాలి

### మోడీ రాక్షస పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్ సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 19) మంగళవారం రోజు బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ విడుదల చేసిన అనంతరం టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంఛార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ ప్రీతం నాయకత్వంలో చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని నవంబర్ 26వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చల్లో ఢిల్లీ తల్కాతొర స్టేడియంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా, ముఖ్య నాయకులు పాల్గొంటారు.తెలంగాణ వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజలు తరలిరావాలని పిలుపునిస్తూ దేశవ్యాప్తంగా గత 10 సంవత్సరాల నుండి మోడి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల,మీద అనేక దాడులు మతతత్వ వాదులు చేస్తుంటే ఈ మోడీ బిజెపి ప్రభుత్వం వారిని కాపాడుతూ వస్తుంది.గత కొన్ని నెలల నుండి రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్రతో ప్రజాస్వామ్యవాదుల పై కేసులు పెట్టి అనేక మందిని జైలుకు పంపించడం జరిగింది. ఈ మోడీ ఏ రాజ్యాంగం ద్వారానైతే ప్రధానమంత్రి




అయ్యారో అదే రాజ్యాంగాన్ని నీరుగార్చాలని చూస్తున్నారు.బిజెపి పాలిత ప్రాంతాల్లో దళితులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోయాయి ప్రశ్నించిన దళితులపై హీనంగా నగ్నంగా ఎంతో మందిని హత్య చేస్తున్నారు దీన్ని బిజెపి ప్రభుత్వం నేరస్తులకే వత్తాసు పలుకుతు న్నారు.రాజ్యాంగాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో కుట్రలు చేస్తు న్నారు దీన్ని ప్రజలు ఇప్పటికే పసిగట్టారని దేశవ్యాప్తంగా ప్రజలంతా ఒక తాటిపైకి వచ్చి మోడీపై ఉద్యమం చేయకుంటే రానున్న రోజుల్లో పూర్తిగా స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉం దని ఆడవాళ్లు రోడ్డు మీద తిరుగలేని ప్రమాదం ఉందని అనేక సర్వేలు చెబుతున్నాయి .ప్రజ చైతన్యవంతులై మోడీ ప్రభుత్వం పై దేశవ్యాప్తంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు



## మహారాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం:ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

### బీజేపీ కూటమి మోసాలను నమ్మకండి..'అర్ని' నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో:ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 19 జనసముద్రం న్యూస్

ఆదిలాబాద్: మహారాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపర్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆదివారం యవత్మాల్ జిల్లా 'అర్ని' నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జితేందర్ శివాజీ రావు మోగేకు మద్దతుగా ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ బీజేపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని అక్కడి ప్రజలను కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని,ఇక్కడ కూడా కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ నాయకత్వానికి మద్దతు తెలిపాలని అన్నారు.కాంగ్రెస్ సర్కార్ మహారాష్ట్రలో రావడం ఖాయమని స్పష్టం చేశారు..ఈ ప్రచారంలో సునీల్ జాదవ్,నారాయణ షిండే, గాటంజి బ్లాక్ ప్రెసిడెంట్ సహా దేవ్ రాథోడ్,మాజీ సర్పంచ్ గొట్టి ప్రమోద్,కరుణాకర్ పాల్గొన్నారు.



## యాసారపు బాబు యూత్ కాంగ్రెస్ బాబు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఘనంగా జరిపినారు

జనసముద్రం న్యూస్, నవంబర్ 19:అమరవరంఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఇందిరా గాంధీ జయంతి ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నిజాముద్దీన్ నాయకుడు అన్నం శౌ రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నం కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన వెంకటేశ్వర్లు సింగిల్ విండో డైరెక్టర్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు







## ఇల్లందు, భద్రాచలం శాసనసభ్యులును ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 19

మహబూబాబాద్ జిల్లాబయ్యారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం. స్థానిక ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గారిని భద్రాచలం శాశనసభ్యులు తెల్లం వెంకట్రావు ని కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్ రాసమల నాగేశ్వరావు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 19,

మధిర మున్సిపాలిటీ పరిధిలో శ్రీరస్తు కళ్యాణమండపం నందు జరుగుచున్న పాలడుగు మురళి మోహన్ రావు, లక్ష్మీ భారతి దంపతుల కుమారుడు సతీష్, శ్రావణిల వివాహ రిసెప్షన్ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిసెట్టి రంగారావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి( విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి. పాషా అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 19

మహబూబబాద్ పట్టణ పరిధిలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి( విహెచ్పిఎస్ ) ఆధ్వర్యంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి. పాషా అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలు ప్రారంభం అయ్యాయి,ఈ దీక్షలు గౌ, తక్కెళ్లపల్లి రవిందరావు ( ఎమ్మెల్సీ ) ప్రారంభం చేశారు,అనంతరం మాట్లాడుతూవికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి రాక ముందుకు ఎన్నికల్లో వికలాంగులకు 6000 వేలు,వృద్ధులు, వితంతువులకు,చేనేత కార్మికులకు,గీత కార్మికులకు 4000 వేలు ఇస్తానని ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అలాగే ఎం.ఎస్.పి ఎం .ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు,మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మద్దతు తెలిపి మాట్లాడుతూహామీలను వెంటనే అమలు చేయకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లను అడిగే హక్కు ప్రభుత్వానికి లేదని హెచ్చరించారు, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ఓటు పరంగా రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సత్తా చాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,వార్డు కౌన్సిలర్ యాళ్ళ మురళీధర్ రెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ఎమ్మార్పీఎస్



జిల్లా అధికార ప్రతినిధి మద్దతు తెలిపారు, పోలేపాక ప్రవీణ్ మాదిగ దీక్షలో పాల్గొన్న వారు వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు అబ్బూరి వినోద్ రెడ్డి, చలగోల వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు బైగల్ల సహదేవుడు, జేరిపోతుల నారాయణ గండమల్ల సంజీవ జిల్లా కార్యదర్శి జల్లే ఉపేందర్, గుల్ల శ్రావణ్,జిల్లా నాయకులు దొంతు వెంకన్న, వీహెచ్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళపల్లి మంజుల, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి సుమతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క రాము, బూర్ల ఉపేందర్ గౌడ్, రషిద, చామకూరి రాంబాబు, ఎం ఎస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, జిల్లా నాయకులు ఈదురు సైదులు, రమ,సోని, పాల్గొన్నారు,

## విద్యార్థులకు ర్యాగింగ్ పై అవగాన కల్పించిన టౌన్ ఎస్సై సంధ్య మధిర టౌన్ పోలీస్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, నవంబరు 19

మధిర %ం౩% కాలనీ స్కూల్ నందు ర్యాగింగ్ పై అవగాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది.ర్యాగింగ్ అనేది కఠినమైన నేరంగా పరిగణించబడుతుంది. ర్యాగింగ్ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించడం జరిగింది.ర్యాగింగ్కు గురయినప్పుడు వెంటనే ప్రిన్సిపాల్ లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలని, పోలీసు హెల్ప్లైన్ లేదా మహిళా హెల్ప్లైన్ నంబర్లను ఉపయోగించాలని, రహస్యంగా తమ సమస్యను వెల్లడించడానికి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నెంబర్ ఇవ్వడం జరిగింది.అలాగే విద్యార్థులు ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.పాఠశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, యాంటి ర్యాగింగ్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించడం జరిగింది.ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ఒకరిపై మరొకరు స్నేహ పూర్వకంగా ఉండాలని చెప్పడం జరిగింది. కార్యక్రమం



లో పాఠశాల హెడ్ మాస్టర్ , టీచర్స్ మరియు మధిర టౌన్ యస్ ఐ సంధ్య, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళ నాయకులు మాజీ ప్రదాని

## ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకోవాలి ఎమ్మెల్యే డా,, భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 19



మహబుబాబాద్ పట్టణ పరిధిలో ఇందిరాగాంధీ సెంటర్లోభారత ఉక్కు మహిళ ప్రధాన మంత్రి భారతరత్న అవార్డు గ్రహీత ఇందిరా గాంధీ 107 జయంతిని పురస్కరించు కొనిమహబూబాబాద్ పట్టణ కేంద్రంలోమహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా,,భూక్య మురళి నాయక్ పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది...అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డా,, భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.....భారతదేశానికి గొప్ప ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినటువంటి గొప్ప మహానేత ఈరోజు వారు చూపినటువంటి దారిలో ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన, వర్గాలు ఎంతోమంది అభివృద్ధి అయ్యారు ఇందిరా గాంధీ భారతదేశానికి వన్నెతెచ్చిన గొప్ప నాయకురాలు గరీబ్ హటావో, బ్యాంకులను జాతీయకరణ, గ్రీన్ రెవల్యూషన్, రాజా ఆభారణలు రద్దు చేసి ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకొచ్చి ఒక గొప్ప నాయకురాలుగా తీర్చిదిద్దుకున్నటువంటి నాయకులు ఇందిరా గాంధీ అందుకనే వారికి భారతరత్న అవార్డు కూడా ఇవ్వడం జరిగింది. ఈరోజు రాజకీయాలకు రావాలనుకు న్నటువంటి మహిళలు ఇందిరాగాంధీ ని స్ఫూర్తిగా తీసుకొని రావాలని మాట్లాడడం జరిగింది. అదేవిధంగాఘణపురపు అంజయ్య మాట్లాడుతూ..దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పరిపాలన చేసినటువంటి గొప్ప మహానేత ఇందిరా గాంధీ వారు తెలంగాణ రాష్ట్రంలో లంబాడ సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి



సాధించారంటే ముఖ్య కారణం ఇందిరా గాంధీ గారే ఇందిరా గాంధీ తెచ్చినటువంటి గొప్ప సంస్కరణలే నేడు భారతదేశం అంతా కూడా అవలంబిస్తున్నది ప్రపంచవ్యాప్తంగా గొప్ప కీర్తి ప్రఖ్యాతులు సంపాదించి నటువంటి ఇందిరా గాంధీ దుర్మార్గుల చేతిలో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు బలి కావడం దేశానికి పెద్ద లోటు అని మాట్లాడడం జరిగింది.ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వివిధ వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఐ ఎన్ టి యూ సి, మహిళా వింగ్ ఎన్ ఎస్ యు ఐ విభాగం, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# టాప్రా ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 19)

మంగళవారం రోజున కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టాప్రా రాష్ట్ర శాఖ ఆదేశానుసారము ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనైనది.ఇట్టి ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి నాలుగు డీఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.అదేవిధంగా కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించాలని అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 15000 రూపాయలు చెల్లించాలని ప్రతి జిల్లా కేంద్రంలో రెండు వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో పెన్షనర్లకు ఉద్యోగులకు



ఉపాధ్యాయులకు వైద్యాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరినారు.గ్రాడ్యుటీని కేంద్ర ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 లక్షలు చెల్లిస్తూ పెన్షనర్లు కూడా తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైనందున వారికి ప్రత్యేక ఇంక్రిమెంటును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కట్ట నాగభూషణ చారి, ట్రెజరరీ ఇరువంటి తిరుమలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి ,రాయి కంటి రామకృష్ణయ్య ,ఆర్టీసీ మల్లయ్య, చొల్లేటి మల్లారెడ్డి ,అరికాల చంద్రమౌళి, తాటిపాముల కనకయ్య, ఎస్ సారభద్ర స్వామి, బి జగదీశ్వర్ గౌడ్ ,కొండా రాజయ్య,ఎం గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ,ఊకంటి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు



### వివాహ శుభకార్యానికి సహకారం అందిందించిన రఫీ భాయ్

దామరచర్ల మండలం.నవంబర్ 19.(జనసముద్రం న్యూస్):

తన వంతుగా సహాయ సహకారాలను అందిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు వెళు తున్నారు మండల యువజన నాయకులు రఫీ బాయ్,మండల కేంద్రానికి చెందిన కోట గురువయ్య,సంతోష వారి కుమార్తె అయిన లలిత వివాహ శుభకార్యానికి ఆపద్బంధం పథకం ద్వారా 25 కేజీల బియ్యాన్ని అందించారు,నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహకారాన్ని అందిస్తున్నందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో సందాల బాబు,సందాల దేవయ్య,సందాల శంబయ్య,గడ్డం నగేష్,భైరం నవీన్,కోట గామయ్య,కోట నాగయ్య,పరంగి నాగయ్య,పోకల జోజి బాబు,పరంగి వెంకటేష్,కోట వెంకటేశ్వర్లు,పరంగి వెంకటేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




### అన్నోజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాదం కార్యక్రమం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (నవంబర్.19) జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ షిరిడిసాయి అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప మాలదారులకు 20-11-2024 నుండి 01-012025 వరకు ప్రతి సంవత్సరంలాగే దేవస్థాన కమిటీ,భక్తుల సహకారంతో నిత్య అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించబడుతుంది.మరియు తేదీ.26-12-2024 మంగళవారం రోజున శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మరియు పంబ్బారట్టు,నిత్య గణపతి హెూమము మరియు కలశాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ పెద్దలు తెలియజేయడం జరిగింది





### నేటి యువత ఇందిరాగాంధీ గారిని ఆదర్శంగా తీసుకోవాలి.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 19 హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ఆదేశాల మేరకుస్వర్గీయ మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.ఇందిరాగాంధీ ఆలోచన ప్రజలకు న్యాయం చేయాలి, గరిబి హటావో, బ్యాంకుల జాతీకరణ, అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఉక్కు మహిళాగా పరిపాలన దక్షతగా ఇంద్ర గాంధీ పాలించారని ప్రపంచంలోనే తనకంటూ ఒక గుర్తింపు తీసుకొని వచ్చారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్,నాయకులు,మహిళ నాయకురాల్లు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



### తన శిష్యుడు కుటుంబాన్ని ఆదుకున్న గురువర్యులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 19

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన వల్లాల వీరభద్రి ఇటీవల కాలంలో మృతి చెందాడు.తనకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులు,గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోత్ కిషన్ నాయక్ అనంతారంలో తన శిష్యుడు వల్లాల వీరభద్రి నిరుపేద కుటుంబానికి మూడు వేల విలువచేసే యాభై కిలోల బియ్యాన్ని అందించారు.తనవద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న వీరభద్రి మృతి చెందడంతో గురువు కిషన్ నాయక్ కన్నీటిపర్యంతమయ్యారు.శిష్యుడి కుటుంబానికి చేయూతను అందించిన ఉపాధ్యాయుడు కిషన్ నాయక్ ను ఉద్యోగులు,రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పలువురు అభినందించారు.

### మాంసం దుకాణాల ఇష్టారాజ్యం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 19



మహబూబాబాద్ పట్టణంలో మాంసం విక్రయాలను ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో మృత, మృతజీవాల మాంసాన్ని అమ్మతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దుకాణాల నిర్వహణలో నాణ్యతాప్రమాణాలపై దృష్టిసారించాల్సిన అధికారులు వాటి వైపు కన్నెత్తి చూస్తున్న దాఖలాలు లేవు. పొట్టేలు, మేకపోతు తదితర జీవాల మాంసం కొందరు దుకాణదారులు ఫ్రిజ్ల్లో పెట్టి రెండు, మూడు రోజులు విక్రయిస్తుండడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఇలాంటి మాంసాన్ని కొన్ని హెూటళ్లకు తక్కువ ధరకే ఇస్తుండడంతో వారు కర్రీ, బిర్యానీ వంటకాల్లో మసాలాతో కలిపి వండివార్చుతున్నారు. వాటిని ఆరగించిన భోజనప్రియులు రోగాలను కొనితెచ్చుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. కొన్నిప్రాంతాల్లో చనిపోతున్న కోళ్ల మాంసా న్ని అమ్మకాలు జరుపుతున్నారు. అటకెక్కిన తనిఖీలు...నిబంధనల ప్రకారం మాంసం దుకాణదారులు మేకలను, గొర్రెలను, తదితర జీవాలను కొనేటప్పుడు సంబంధిత అధికారి జంతువు ఆరోగ్యంగా ఉందా, లేదా అని పరిశీలించి ముద్ర వేయాలి. మున్సిపాలిటీలో పశు వుల వైద్యులు, పల్లెల్లో పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనిఖీలు అటకెక్కాయి. నాసిరకం మాంసం విక్రయాలు అరికట్టాల్సిన ఆహార భద్రత నియంత్రణ అధికారులు కనీస తనిఖీలు కూడా చేయలేని దుస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులతో పాటు స్థానిక అధికారులు మాంసం విక్రయాలు, దుకాణాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించారు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్,నవంబర్.19

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందజేయడమే కాకుండా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వేచి ఉన్న రోగులను పరీక్షించి వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఆబా కార్డులను 100% పూర్తి చేయాలని, గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపే నమోదు చేసుకొని వారి యొక్క మొదటి రెండు పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చేత, మూడవ నాలుగవ పరీక్షలను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని గైనకాలజిస్టచేత పరీక్షలకు తీసుకువెళ్లాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆలేరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 20,నవంబర్,2024

# భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



జనసముద్రం న్యూస్ ,కరకగూడెం ,నవంబర్ 19.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ,
భారతదేశంలో మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధానమంత్రి,ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారని ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు1980లోనాలుగోపర్యాయం ప్రధానమంత్రిగా పనిచేశారని అన్నారు.భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె 1964 సంవత్సరంలో తండ్రి మరణం తర్వాత రాజ్యసభ కి ఇందిరా గాంధీ ఎన్నిక అయ్యారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బిజ్జా రామనాథం , మాజీ ఉపసర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు ,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల నాయకులు అత్తే సారయ్య స్వామి , బరపటి వెంకన్న , పునెం బుచ్చయ్య , గాంధర్ల రామనాథం , దొంతు మల్లయ్య స్వామి , ఎల్లబోయిన బుచ్చయ్య , తోలెం కృష్ణ ,తొలెం అప్పారావు ,వగలబోయిన శ్రీను , జిమ్మిడి నవీన్ ,గూటం శేఖర్ ,మహిళలు,యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో కళాకారులు



జనసముద్రం న్యూస్ ,నవంబర్ 19.
హుస్నాబాద్ లో ప్రజా పాలన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 కి సంబంధించి సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళయాత్ర వాహనాలను ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం రోజు నుండి డిసెంబర్ 7 వరకు గ్రామగ్రామాన గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన కార్యక్రమాల పై అవగాహన కల్పించనున్న సాంస్కృతిక కళా బృందం..సంవత్సర కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రచారం చేయడానికి సమాచార తెలంగాణ ప్రభుత్వం పక్షాన 33 జిల్లాలలో ఇలాంటి వాహనాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తుంది.
హుజురాబాద్ ప్రాంత కళాకారులు కూడా చారిత్రాత్మక చరిత్ర లో ఉన్నారు..
ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్,ఎర్ర సురేష్, రావుల తిరుపతి, పి పద్మ ,రావుల సాయికుమార్ ,మహాదేవుని శ్రీధర్, ఎండి నిజాముద్దీన్ ,గూడెల్లి కోమల దొగ్గల శ్రీధర్ ,ఎండి ఆసియా కొంకటి తిరుపతి , దొగ్గల రాజు ఉన్నారు

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన పొత్నక్ ప్రమోద్ కుమార్..





జనసముద్రం న్యూస్ ,ప్రతినిధి:
భువనగిరి పట్టణంలోని స్థానిక 10,వ 26 వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతన్న ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ వాళ్ల సూపర్వైజర్ లాలయ్య కు సూచించారు జరుగుతున్న పనులపై అధికారులతో సంబంధిత పి ఆర్ అధికారి ప్రసాదుతో మున్సిపల్ డి ఈ కొండలరావు తో ఫోన్లో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా వేస్తున్న పైపులైన్లను నిర్మిస్తున్న మ్యాన్ వాళ్లకు క్యూరింగ్ చేయాలని తోడిన మట్టిని ఎప్పటికప్పుడు పూడ్చివేసి రాకపోకలకు అంతరాయం కలవకుండా చూడాలని కోరారు ప్రజలు కూడా జరుగుతున్న పనులను ఇబ్బందులు వచ్చిన అభివృద్ధికి సహకరించాలని నాణ్యత పరిణామాలు పాటించినట్లయితే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బింగి బిక్షపతి బింగి భాస్కర్ మాటూరు బాలేశ్వర్ వెంకటేశ్వర పంతులు బడుగు శేఖర్ బిక్షపతి రిటైర్డ్ టీచర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డ్ నూతన కార్యదర్శి గా కృష్ణ ఆదిత్యను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు..నూతన ఎస్ కృష్ణ ఆదిత్య ఘనంగా సన్మానం...





జనసముద్రం న్యూస్,ప్రతినిధి:
ఇంటర్మీడియట్ బోర్డు నూతన కార్యదర్శి ఏస్ కృష్ణ ఆదిత్య బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి సాధారణంగా ఆహ్వానించినారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ గౌరీ సతీష్ , రాష్ట్ర అధికార ప్రతినిధి సింగనబోయిన మల్లేశం, యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీ శంకర్, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరైనారు.

# ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల ప్రచార వాహనం ప్రారంభించిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.కళాయాత్ర ద్వారా ప్రజాపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును,విజయాలను ప్రజలందరికీ తెలియజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రారంబిస్తున వరప్రసాద్ రెడ్డి



జనసముద్రం న్యూస్ ,నవంబర్ 19.
అమనగల్ పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం సందర్భంగా.ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన. ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి.
ఈ సందర్భంగా.వారు మాట్లాడుతూ..
నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్&.టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరం...
మంగళవారం 19 నుండి 27 వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందని... మొదటిరోజు ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత కంటి శిబిరంలో... .మొదటి రోజు సాయంత్రానికి 430 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా... దాదాపు 220మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,26 మంది పేషంట్లు మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు..
ఇంకా ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో...శంకర నేత్రాలయ వైద్యులు బైరం రాజు,ప్రశాంత్,బాను,మహేష్,వెంకటేష్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లయ్య,మల్లేష్ నాయక్,రమేష్ గౌడ్,కొండల్ యాదవ్,రమేష్నాయక్,కొండల్రెడ్డి,రఘు,యాదయ్య, శేఖర్,శ్రీపతి,రవియాదవ్,అభినవ్రెడ్డి,శ్రీను,మహేష్, మల్లేహ్ నాయక్,కళ్యాణ్,భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హజరత్ సొంటే పీర్ దర్గా గంధం ఊరేగింపు





- ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్,పోతం శెట్టి వెంకటేష్ వర్లు
- గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
భువనగిరి,పట్టణంలోని హజరత్ సొంటే పీర్,రహమతుల్లా అలై దర్గా గంధం,ఊరేగింపు,దర్గా ముతవల్లి ఇబ్రహీం,బియా బాని ఇంటి నుండి భక్తుల నడుమ,భక్తి శ్రద్దలతో, ప్రారంభమై,కల్మ నాతే షరీఫ్ పఠిస్తు హైదరాబాద్,చౌరస్తా వద్ద ఉన్న దర్గా వరకు చేరుకుంది.అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో దర్గా ముతవల్లి ఇబ్రహీం బియబాని.మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. గ్రంధాలయం చైర్మన్ ఎండీ అవైస్ చిస్తీ గారు.అయ్యుబ్ బియా బాని మౌలానా షోయేబుర్రహ్మాన్ మౌలానా దస్తగిర్ వక్ఫ్ ప్రొటెక్షన్,కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,మైనారిటీ నాయకులు అమీన్ మెమన్ ఎండీ షరీఫ్,ఎండీ వహీద్ ఎండీ తాహేర్,ఎండీ నజీర్ ఘులాం హుస్సేన్,ఇసాక్ మెమన్,ఫైసల్ ఖాద్రి రెహాన్,మాజ్, అబ్రార్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి



**ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి**
**ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి**

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 19
మనూర్ మండల పిఎసి పరిధిలో ఆశ వర్కర్ల సమావేశం సందర్భంగా ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ఆశ వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసిగా డిమాండ్ చేశారు కనీస వేతనాలు ప్రభుత్వం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టడం జరిగింది వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సర్వేల పేరుతో అధికారుల వేధింపులు ఆపాలని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశ వర్కర్లకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఎలీషా లక్ష్మి సాయమ్మ మంజుల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

# మతసామారస్యాన్ని చాటిన మైనార్టీ నాయకులు రఫీ భాయ్..



దామరచర్ల మండలం.నవంబర్ 19.(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న వితరణ కొరకు హిందూ,ముస్లిం భాయి భాయి అనే విధంగా ముస్లిం మైనార్టీ నాయకులు రఫీ భాయ్ 50 కేజీల బియ్యన్ని అందించి మతసామరస్యాన్ని చాటారు,స్వాముల అన్నదాన వితరణ కోసం మతసామరస్యాన్ని చాటి బియ్యం అందించినందుకు గాను పలువురు పెద్దలు అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాల సత్యనారాయణ,మండల నాయకులు గాలం వెంకన్న,గురు స్వామి కోటయ్య,కొండారపు నాగేశ్వరరావు,ఆర్కే మెడికల్ శ్రీను,నూకల అంజి,సోము నారాయణరెడ్డి,కాలే బ్రహ్మయ్య,రవి నాయక్,పగిడి వెంకటేశ్వర్లు,మోదాల కృష్ణంరాజు,టైలర్ సత్యం,నూకల నాగేశ్వర రావు,శ్రీను,కుక్కల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగారం లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం నవంబర్ 19:
భారత తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఈ రోజు గంగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ.శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చూచనల మేరకు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు.ఇందిరా గాంధీ జయంతి నీ పురస్కరించుకొని నిర్వహించుకునే జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ.నెహ్రూ నుంచి అందిపుచ్చుకున్న నాయకత్వం పటిమతో ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశ ప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేశారని పేదలు.మహిళలు.అభ్యున్నతి కి ఇందిరమ్మ విశేష కృషి చేశారు అని గుర్తు చేశారు.భారతీయ శక్తి కి మహిళలే ప్రతీకలు అన్న ఇందిరా గాంధీ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రస్తావించారు.దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి బ్యాంకులను జాతీయం చేసిన గొప్ప నాయకురాలు అని.కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని ఇందిరా గాంధీ ఆశయాలను ఆదర్శంగా.తీసుకొని ముందుకు సాగుదాం అని కొన్ని రోజుల్లో ఇందిరా గాంధీ పేరుతో ఇందిరమ్మ ఇళ్లను పేద కుటుంబాలకు అందచేసే కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్యం చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ.జడ్పీటీసీ.కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రజాభీష్టం మేరకే పాలన





జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 19
ప్రజాభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. మంగళవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజాపాలన గురించి ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మేలుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆధ్యురాలు ఇందిరా గాంధీ:ఆత్రం సుగుణక్క ఉట్నూర్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు, నివాళు లర్పించిన ఆత్రం సుగుణక్క





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 19
ఉట్నూర్: దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదరిక నిర్మూ లనకు కృషి చేసిన నాయకురాలు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్కఅన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా సుగుణక్క మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు.జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు.గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని, ఆమె ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీ ఇందిరా ఫెలోషిప్ సంస్థను ఏర్పాటు చేసి మహిళలు రాజకీయాల్లో ఎదగటానికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సునిల్ జాదవ్, సుభాష్,విశాల్, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడాలపై కేసులు ఎత్తివేయాలి



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 19
లగచర్ల గిరిజన లంబాడి కులస్తులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని లంబాడీ హక్కుల జాగృతి సమితి మండల అధ్యక్షులు బి సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన లంబాడి కులస్తులపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆ జాగృతి సాగుచేసుకుంటున్న సమితి నాయకులు మంగళవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తరతరాలుగా గిరిజన లంబాడీలు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం ఫార్మా కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వక అధ్యక్షులు దినేష్ నాయక్, ఉప అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, బాదావత్ రాజు, భరత్ నాయక్, BVS, కైలాష్, జబ్బర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి నల్లచెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19)
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట మున్సిపల్ పట్టణంలోని గుండ్లపల్లి నల్లచెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి వద్ద సొంత నిధులతో డిపి ని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండలం నల్లచెరువు,తోపుగాని చెరువు,గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీంతో పాటు పట్టణంలో పెద్దమోరి పుర్తి స్థాయిలో మురికిగా ఉండటం ఇప్పుడు వచ్చిన ఈ నీటి తో పెద్ద మోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడంతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి దోమలు లేని ప్రదేశంగా మారింది.ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు పట్టణంలోని పలు కాలనీల వద్ద డ్రైనేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.
ఈకార్యక్రమంలోయాదగిరిగుట్టమున్సిపల్చైర్మన్,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, పట్టణ అధ్యక్షులు,అధికారులు,యాదగిరిగుట్ట పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి ఊపిరిగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకుందాం -: సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న



యాదాద్రి భువనగిరి జిల్లా,
జనసముద్రం న్యూస్ నవంబర్.19)
రాష్ట్రానికి ఊపిరిగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకుందాం అని సిపిఎం మంచిర్యాలజిల్లా ఉపాధ్యక్షులు కొండ గొర్ల లింగన్న కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామంలో సిపిఎం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కొండగొర్ల లింగన్న ప్రజల నుండి సంతకాలు సేకరించారు. రాష్ట్రానికి ఆయువుపట్టుగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుతూ ఆ సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన తంగళ్ళపల్లి దశరథ చారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హజరై నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్ మరియు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ మోయిన్,నాయకులు బానోత్ చందు నాయక్,సోమ ముత్యాలు,పంజాల ధనంజయ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,తుమ్మల నరసింహ రెడ్డి,ఎలుగల నరేందర్,ఆలేటి రామ్ కొండల్,బద్దం వాసుదేవ రెడ్డి,ఉప్పలంచి శ్రీకాంత్,రాళ్లబండి మహెష్,పల్ల భాస్కర్ రెడ్డి,మంగ లింగేష్,ఓవల్డస్ మహెష్,కాసుల అజయ్ కుమార్,బియ్య సంతోష్ గౌడ్,తూర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్,తిమ్మాపూర్, తపాల్ పూర్, పొన్కల్, రోటి గూడ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఏర్పాటు చేసిన-: ఖానాపూర్ ఎమ్మెల్యే





జన్నారంరిపోర్టర్,జనసముద్రం న్యూస్,నవంబర్ 19
రైతుల మేలుకోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, పోన్కల్, రోటిగూడలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజఫర్ ఖాన్, మేకల మాణిక్యం, కరుణాకర్, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఉన్నారు.

## తంగళ్ళపల్లి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అవైస్ చీస్తి



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎండి.అవైస్ చీస్తి మంగళవారం రోజున టిపిసిసి మెంబర్ & మాజీ ఉమ్మడి నల్గొండ ప్లానింగ్ కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉక్కు మహిళ భారతదేశ తొలి మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో వారి చిత్ర పటానికి పులమాల వేసి రోగులకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నివారులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెండే శ్రీకాంత్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవాబ్ పేటలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 19)
చిగురు మామిడి:భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు.
ఈ కార్యక్రమంలో నవాబుపేట తాజా మాజి సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎండీ షాబోధిన్, మండల సోషల్ మీడియా బోయిని వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన తిరుమల్ నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామానికి చెందిన చేవగోని లక్ష్మయ్య తండ్రి చేవగోని నర్సింహ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం అర్ధరాత్రి సమయంలో తుది శ్వాస విడిచారు.
వారి నిరుపేదైనా కుటుంబాన్ని పరామర్శించి దేవసోత్ తిరుమల్ నాయక్ రూ.5,000/- వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంతూరి బాల్ రాజ్ గౌడ్,సత్తయ్య,సత్యనారాయణ,రమేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ యాక్సిడెంట్ డ్రైవర్ నిర్లక్ష్యం



జనసముద్రం న్యూస్,నవంబర్.19,
మేడ్చల్ జిల్లా
కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కుందనపల్లి రోడ్డు పై ఉదయాన్నే చీర్యాల స్కూల్ కి వెళ్తున్న ప్రైవేటు బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కరెంటు స్తంభమునకు ఢీ కొట్టి ముందుకెళ్లి చెట్టుకు తాకి ఆగడం జరిగినది స్కూల్ పిల్లలు దాదాపు 40 మంది దాకా అందులో ప్రయాణిస్తున్నారు వాళ్లంతా సురక్షితంగా ఉన్నారు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు అనుభవం లేని డ్రైవర్ వల్ల ఈ సంఘటన జరిగినది ఇకముందు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉద్యోగంలో పెట్టవలసిందిగా స్కూల్ యజమానిని కోరడం జరిగినది

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి.

**- సమయపాలన పాటించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్.**
**- హాస్పిటల్, ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి**



మహేశ్వరం నవంబర్ 19,జనసముద్రం న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి ఆస్పత్రి పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డయాలసిస్ సెంటర్ ను తనిఖీ చేశారు.డయాలసిస్ అధికారులతో మాట్లాడుతూ.. రోజు ఎంత మందికి డయాలసిస్ చేస్తున్నారని అడిగి, డయాలసిస్ పేషంట్లతో పాటు రోగులను తిట్టుకోకుండా మానవత్వంతో వైద్యం అందించాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.విద్యార్థులను డిజిటల్ తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పదవ తరగతిలో పదికి పది మార్కులను సాధిస్తే పదివేల రూపాయలను బహుమతిగా అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు సిరిగిరి పురం, ఆకన్ పల్లి స్కూల్ విద్యార్థులు బస్సు సౌకర్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలో ని మన్సాన్ పల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎంఈఓ కస్నానాయక్, ఎంపీ ఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో జోరుగా సాగుతున్న అక్రమ కట్టడాలు.. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**- అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ కట్టడాలు: మేనేజ్ చేస్తున్న చైన్ మ్యాన్లు...**
**- మల్కాజిగిరిలో చైన్ మ్యాన్లు చేతివాటం...**
**- అన్ని తామయ్ పైరావీలు చేస్తున్న చైన్ మ్యాన్లు..**





మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ నవంబర్ 19: ప్రతినిధి మల్కాజిగిరి నియోజకవర్గం, నేరేడు మెట్టు డివిజన్ పరిధిలోని యాప్రాల్లో లో అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వారిని అడ్డుకున్న నాధుడే కరువయ్యాడు. యాప్రాల్ మెయిన్ రోడ్ మీద గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా , బాపూజీ నగర్ కాలనీ సాయిబాబా గుడి వెనకాల యదేచ్ఛగా అక్రమంగా అనుమతులు లేకుండా మూడు, ఐదు అంతస్తుల నిర్మాణాలు దర్జాగా నిర్మిస్తున్నారు. సదరు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తమకు ఏమీ పట్టనట్టు వ్యవహరించడం విడ్డూరం. 200 గజాలు లేని స్థలంలో ఐదు అంతలస్తులు నిర్మాణం జరుపుతున్నారంటే ఎంతమందిని మేనేజ్ చేసుకుని అంతటి కట్టడం జరుపుతున్నారో ఇట్టే తెలిసిపోతుంది. ఏసీబీ కింద పనిచేస్తున్నచైన్మ్యాన్లుతమ చేతివాటంతో అక్రమార్కులతో కుమ్మక్కై మేనేజ్ చేస్తున్నారు. అక్రమ కట్టాలపై చర్యలు తీసుకోవాల్సినఅధికారులుస్పందించకపోవడం చూస్తుంటే వారు చేసే వృత్తిపైన వారికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థంఅవుతుంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలు పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బహిరంగ చెత్త వేసిన వారికి 1000 జరిమానా.. సొంత ఖర్చులతో కెమెరా మైకు ఏర్పాటు చేసుకున్న కాలనీవాసులు





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ నవంబర్19: ప్రతినిధి మల్కాజిగిరి నియోజకవర్గం,వినాయక నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ స్మశాన వాటిక ఎదుట బహిరంగ చెత్త వేస్తున్న ప్రాంతాన్నీ (జీవీపి) చెత్త వేయకుండా నూతన విధానంతో జిహెచ్ఎంసి సి.సి. కెమెరాలు, మైకు ఏర్పాటు చేయడం జరిగింది. చెత్త వేస్తున్న వారిని మైకు ద్వారా ఇక్కడ చెత్త వేస్తున్న వారికి 1000 జరిమానా విధించబడునని హెచ్చరించడం జరుగుతుంది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, జిహెచ్ఎంసి వై.నాగరాజు శా.సూపర్ వైజర్ మాట్లాడుతూ మల్కజిగిరిలో కాలనీ సంఘాల వారు ముందుకు వచ్చి నూతన విధానాలతో కాలనీలల్లో చెత్త పాయింట్స్ రహితంగా తీర్చుద్దుకోవాలనీ పారిశుద్యం మేరుగు పరచాలని అందుకు జిహెచ్ యంసి సహకారం ఉంటుందని అన్నారు. కాకతీయ నగర్ కాలనీ వారు రూ.10,000 వేలు ఖర్చుతో కెమెరాలు, మైకు ఏర్పాటు చేసుకున్నందుకు అభినందించినారు. కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్, మంజుల ఏ ఎం ఓ హెచ్ వై నాగరాజు శానిటరీ సూపర్వైజర్, భాస్కర్ జవాన్ ఎస్ఎఫ్ఐ ఉమాదేవి,కాకతీయ నగర్ అధ్యక్షులు, కార్యదర్శి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:-రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్
భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఐకెపి,పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు,వలిగొండ మండలం లోని సంగెం గ్రామంలో ఐకెపి,పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలు,సంగెంలోని ధాన్యలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను పరిశిలించిచారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలు లేదని,దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు.రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.కోనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.
అనంతరం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఉన్న ధాన్యలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికపుడు అన్లోడ్ చేసుకోవాలని,ధాన్యంసేకరణలోరైతులకుఇబ్బందికలగకుండా మిల్లర్లు అప్పటికప్పుడే కొనుగోలు చేయాలన్నారు.మిల్లర్లు దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలని రైస్ మిలర్లకు ఆదేశించారు.ఏమైనా సమస్యలు వస్తేవెంటనేసంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత,తహసిల్దారులు,అధికారులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం

- బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం....
- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్....



మెదక్ జిల్లా ప్రతినిధి, చేగుంట. నవంబర్ 19
( జనసముద్రం న్యూస్):-

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం చంధాయిపేట గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వే లో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అయ్యి బీసీలకు రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ లు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది అని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి జరగబోతుంది.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

## జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 19

డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీరబ్రహ్మాచారి, లు ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్07-12-2024జిల్లాలోనిమహబూబాబాద్, మరిపెడ,డోర్నకల్,తొర్రూరు మున్సిపాలిటీలు, 18 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనరసయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచిమూడుగ్రామాల్లోకార్యక్రమాలునిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, డి సి ఓ వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డీఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నసందర్భంగాప్రజాపాలనప్రజావిజయోత్సవాలు-2024కార్యక్రమాన్నితెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో బాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-2024" "ప్రజా కళాయాత్ర" ను జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజూ 3 గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రచారం గావించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, డిఆర్డిఓ అధికారి సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభవృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారులు పాటలు పాడారు.

# అమరవీరుల ఆశయాలను సాధిద్దాం

- కట్ల గంగన్న ఆశయాలను కొనసాగిద్దాం
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు



ఖానాపూర్ నియోజకవర్గం,
నవంబర్ 19, (జనసముద్రం న్యూస్):

కట్ల గంగన్న ఆశయాల వెలుగులో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కడెం మండలంలోని అంబరి పేట గ్రామంలో కట్ల గంగన్న వర్ధంతి సభలో మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి, కోసం అనేక మంది విప్లవ వీరులు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారని, భూస్వామి కడెం నారాయణరెడ్డి కి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కట్ల గంగన్న ప్రజల తరపున నిలబడి వేలాది ఎకరాల భూమిని భూస్వామి కడెం నారాయణరెడ్డి దగ్గర నుండి ఎర్రజెండాలు పాతి పేదలకు పంచి పెట్టారన్నారు. వేలాది మంది కుటుంబాలు ఈరోజు వాటిని అనుభవిస్తూ అభివృద్ధి చెందారని తెలిపారు. తెలంగాణ ప్రజా సాయుధ పోరాటంలో అమరుడు దొడ్డి కొమరయ్య మొదలుకొని లింగన్నవరకు వేలాదిమంది ఈ నేల కోసం, సమ సమాజం కోసం అమరులయ్యారని వారందరికీ నివాళులు తెలుపుతున్నామన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటంలో ప్రజలు నిలబడి పోరాటం చేయాలని, ఇప్పుడు పాలకవర్గ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దుర్గం లింగన్న, గజ్జన్న, శంకర్, కట్ల రాజన్న, కట్ల వెంకన్న, శంకర్, కట్ల సాగర్, మద్దినేని చిన్న రాజన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మహేశ్వరానికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కాలి

- లేదంటే త్వరలోనే గాంధీభవన్ ముట్టడి.
- మహేశ్వరం మహేశ్వరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నేతలు మునావత్ పాండు నాయక్ ,కృష్ణ నాయక్ , విఠల్ నాయక్.



మహేశ్వరం, నవంబర్ 19 జనసముద్రం న్యూస్: మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ గిరిజన నేతలకు మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వకుంటే త్వరలోనే గాంధీభవన్ ను ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకులు, మాజీ ఎంపీటీసీ మునావత్ పాండు నాయక్, కృష్ణ నాయక్, విఠల్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరం గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మించి మోసం చేస్తున్న కెఎల్ఆర్ ను తరిమికొట్టే సమయం తొందరలోనే ఉందని వారు అన్నారు. అనుకూలంగా ఉన్న నాయకులను మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేయాలనే ఉద్దేశంతోనేకేఎల్ఆర్ఇష్టానుసారంగావ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. మహేశ్వరం మండలం గిరిజన నేతలకు మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వకుంటే మహేశ్వరం మండలం గిరిజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అందరూ కలిసి నగరంలోని గాంధీ భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించకుండా ఇష్టానుసారంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ను ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసం అని వారు పేర్కొన్నారు. గతంలో రఘుపతి కాంప్లెక్స్ లో జరిగిన సమావేశంలో మహేశ్వరానికే మార్కెట్ కమిటీ బాధ్యతలను అప్పగిస్తానని చెప్పి ఇప్పుడు మహేశ్వరానికి మొండి చెయ్యి చూపారని వారు ధ్వజమెత్తారు. మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ గిరిజన నేతలను కేఎల్ఆర్ చులకనగా చూస్తున్నారని వారు ఆరోపించారు. మహేశ్వరానికి తగిన ప్రాతినిధ్యం దక్కకపోతే త్వరలోనే కార్యాచరణను ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చ నాయక్, భాస్కర్ నాయక్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 19

మహబూబాబాద్ జిల్లా అనంతారం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గండి ఉపేందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ రాధ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ గండి ఉపేందర్ రావు మాట్లాడుతూ శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు అనంతరం గ్రామం ఆదర్శ పాఠశాల, ఆదర్శ కళాశాల నందు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు కంటి వైద్య శిబిరంలో 200 మంది పిల్లలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు అని అన్నారు. అనంతారం ఆదర్శ పాఠశాల, ఆదర్శ కళాశాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరం, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గండి ఉపేందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ రాధ, ఉపాధ్యాయులు సునీల్, నాగేశ్వరరావు, హాస్పిటల్ మేనేజర్ ధరావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వంకుడోత్ రమేష్ పవర్, బానోత్ లక్ష్మణ్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వెన్నెల, అనసూయ,పాఠశాలఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థినివిద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

# భక్తి సంతోషాలతో కార్తీక బ్రాహ్మణవన సమారాధన







జనసముద్రం న్యూస్ నవంబర్ 19
బ్యూరో చీఫ్ టి జి & ఎపి

శివ కేశవులను భక్తితో పూజించే పవిత్రమైన కార్తీక మాసంలో వన సమారాధనలు జరుపుకోవడం వందలసంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తోంది. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 19వ తేదీ మంగళ కరమైన మంగళవారం బ్రాహ్మణ సమాజం వారు కార్తీక వన సమారాధన ఆనందోత్సాహాల తో నిర్వహించుకున్నారు.

ముందుగా పెదరావి గూడెం లో వేంచేసియున్న పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తి పారవశ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం చేసుకున్నారు. అనంతరం జగదీష్ గారి పామాయిల్ తోటలో బంధుమిత్రులతో కలిసివనభోజనాలు ఆర గించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల గురించిప్రస్తావిస్తూతమసమాజంలోని పురోహితులు, అర్చకులు, వంట బ్రాహ్మణులు, ఇతర వృత్తుల వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్రాహ్మణులకు అందే విధంగా రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని పేర్కొంటూ, ప్రభుత్వ నామినేటెడ్ పదవులతో పాటు చట్టసభలలో కూడా బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని ఇరు రాష్ట్ర ముఖ్య మంత్రులకు విజ్ఞప్తి చేశారు. తమ సంఘం స్థాపించి 50 సంవత్సరాలు కావస్తోందని, సర్వేజనా సుఖినోభవంతు అని కోరుతూ అందరితో సమానస్యంగా ఉండే బ్రాహ్మణ సమాజానికి కూడా ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని రంగాలలో తగు ప్రాధాన్యం కల్పించాలని బ్రాహ్మణ ప్రముఖులు కోరారు. బ్రాహ్మణ పురోహిత సంఘ స్థాపన కొరకు అన్ని విధాల కృషిచేసి యువతను ప్రోత్సహించిన బ్రాహ్మణ పెద్దలకు ఈ సమావేశం నివాళులు అర్పిస్తూ వారికికృతజ్ఞతలు తెలియజేసింది.

ఈ సమావేశంలో బ్రాహ్మణ ప్రముఖులు కెవిఎస్ శర్మ, ఇంగువ రామకృష్ణ శాస్త్రి, సుందర రామశాస్త్రి, ఆర్.వి .శ్రీనివాస్ శర్మ కంజర్ల విజయకుమార్, ప్రతాపురం నరసింహాచార్యులు, భాస్కరుని. పవన్ కుమార్ శర్మ,సిరిపురం రాజేశ్వర శర్మ,రవి కిరణ్ ఆచార్యులు, పురాణం.రామప్ప శాస్త్రి, రాధాకృష్ణ శాస్త్రి, బుక్కపట్నం. రామాచార్యులు, కేదారేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బారావు శర్మ,, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రా లు అన్ని రంగాలలో అభివృద్ధిచెందాలనికేదారేశ్వర స్వామికి పురోహితులు ప్రత్యేక పూజలు జరిపారు.

## లగచర్ల గిరిజన రైతులు మరియు యువకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే జైలు నుండి విడుదల చేయాలి

- కొడంగల్ ఫార్మా కంపెనీకి భూ సేకరణ నిలిపివేయాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం పూలే అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్,సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి.కిరణ్ కుమార్,పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సుర్వంగా శివలింగం,శక్తి మిషన్ కర్తల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు నాయక్,బిజెపి తుర్కపల్లి మండల అధ్యక్షులు శత్రు నాయక్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రజా సంఘ నాయకులతో నిజ నిర్ధారణ కమిటీ వేసి లగచర్ల గ్రామాల్లో తీసుకెళ్లి వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరడం జరిగింది.గిరిజనులపై దాడికి పాల్పడ్డ అధికారులపై చర్య తీసుకొని ఆ జైల్లో వేసిన గిరిజన రైతులను యువకులను తక్షణమే విడుదల చేయాలని తీర్మానం చేయడం జరిగింది.లేనిపక్షంలో ప్రజాసంఘాల,అఖిలపక్ష సంఘాల అందరూ మద్దతు కూడుకొని పెద్ద ఎత్తున ప్రభుత్వం మీద పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ సీనియర్ నాయకులు చంద్రభాన్ నాయక్,జిల్లా కన్వీనర్ రాములు నాయక్,జిల్లా ఇన్చార్జ్ భాస్కర్ నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్,భువనగిరి పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడ్డ విలేఖరి లక్ష్మారెడ్డికి మైనంపల్లి ఆర్థిక సహాయం

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 19: ప్రతినిధి జర్నలిస్టులకు అండగా ఉంటానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఇటీవల మార్నింగ్ వాకింగ్ కు వెళ్లిన మౌలాలి మరియు గౌతమ్ నగర్ ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి విలేఖరి లక్ష్మారెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్తో హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మంగళవారం లక్ష్మారెడ్డి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి తక్షణ సహాయం 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, మరియు





మల్కాజ్గిరి బి బ్లాక్ అద్యక్షుడు టీ వెంకటేష్ యాదవ్ 10,000 రూపాయలను ఆర్థిక సహాయంగా లక్ష్మారెడ్డికి అందజేశారు పూర్తిగా అండగా ఉండాలని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,వెంకటేశ్వర్ రావు,చంకు శ్రీనివాస్,వినోద్ యాదవ్,లక్ష్మి కాంత్ రెడ్డి, షకీల్,ఇస్తారి,కన్నా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**-పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ**

**-మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం.**

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట్:నవంబర్ 19: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ107వ జయంతి వేడుకలు లక్షెట్టిపేట లో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ లోని విశ్రాంతి భవన ఆవరణలోనిర్వహించినఈకార్యక్రమం లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం మాట్లాడుతూ.
భారతదేశ మాజీ ,తొలి మహిళా ప్రధాని,భారతరత్న ఇందిరా గాంధీ చేసిన సేవలు మరవ లేనివన్నారు. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో





పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకులజాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగాగుర్తింపుతీసుకొచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, నలిమేల రాజు, గుండ శ్రీనివాస్, గుత్తికొండ శ్రీధర్, చిన్న రమేష్, బొప్పు సుమన్, మడిపెల్లి స్వామి, బొప్పు సతీష్, మల్లికార్జున్, హాజి దుమ్మని సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నోటికాడి కూడును లాక్కునే ప్రభుత్వ చర్యలను ఖండించండి

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబర్ 19
వికారాబాద్ జిల్లాలోని లగచర్ల లో జరిగిన సంఘటనలపై నిజా నిజాలను తెలుసుకోవడానికి వెళ్తున్న మహిళా సంఘాలను అడ్డుకోవడమే కాకుండా దౌర్జన్యకరంగా వ్యవహరించడం బలవంతంగా వెనక్కి పంపడం వంటి చర్యలను పి డి ఎస్ యు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజా వ్యతిరేక పాలకులు మాత్రమే ఈ రకమైన చర్యలకు పాల్పడతారని అందుకు రేవంత్ రెడ్డి పాలన నిదర్శనమని. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం తెలిపారు
పి ఓ డబ్ల్యు జాతీ య కన్వీనర్ వి సంధ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ, ప్రొఫెసర్ పద్మజా షా లతోపాటు సజయ్, సిస్టర్ లీజీ, అనసూయ గీత శ్రీదేవి జ్యోతి తదితరులను పోలీసులు అక్రమంగా అడ్డుకోవడం మహిళలని విచక్షణ లేకుండా వారి పట్ల దౌర్జన్యంగా



వ్యవహరించడం దుర్మార్గమైన పద్ధతిని ఇది ప్రజాస్వామికమని చట్ట విరుద్ధమని ఐ ఎఫ్ టు యు భావిస్తుందని అన్నారు
నాగ చర్ల పరిసర గ్రామాల ప్రజలు తమకు అన్నం పెట్టే తమ గ్రామాలకు చెందిన భూములను ఫార్మా కంపెనీలకు ఇచ్చేది లేదంటూ తమ భూముల పరిరక్షణ కోసం గత ఆరు నెలలుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అయినా రేవంత్ ప్రభుత్వం ఈ భూములను బలవంతంగా తీసుకోవడానికి ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ విషయం విధితమే ఈ పరిస్థితుల నేపథ్యంలో లగచర్లలో జరిగిన సంఘటన పై వాస్తవాలు తెలుసుకోవడానికి మహిళా జేఏసీ తరఫున హైదరాబాదు నుండి అక్కడికి వెళ్తున్న మహిళ బృందాన్ని బలవంతంగా వెనక్కి పంపడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శమని, దీని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ఖండించాలని కోరారు. లగచర్ల ప్రజల డిమాండ్ కనుకూలంగా ఆ గ్రామాల ప్రజల భూములను ఆ ప్రజలకే వదిలివేయాలని ఫార్మా కంపెనీలకు భూములు ఇచ్చే ఆలోచనను ఉపసంహరించుకోవాలని పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో శనిగరపు మహేష్, ఎనగందుల వినయ్, ఉదయ్, మెస్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు


## మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 18)
ఇల్లంతకుంట:భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు.



ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలం లోని 18 గ్రామాల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆటల పోటీలు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 19
మహబూబాబాద్ జిల్లా పరిధిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం- 2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ.23-11-2024 న జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 23న ఎన్.టి.ఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు జరుగునని, జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10-17 సంవత్సరాలు మరియు సీనియర్ విభాగంలో 18-54 సంవత్సరాలు వారికి షాట్పుట్, చెస్, క్యారమ్ పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. కావున ఈ పోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసినదిగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు.
ఇతర వివరముల కొరకు 9133415312 సంప్రదించాలని పేర్కొన్నారు.

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి

94941 84136

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube/janasamudram.com

# జన్నారం పలు గ్రామాల్లో పిఏసిఎస్, డిసిఎంఎస్, ఐకెపి ఆధ్వర్యంలో

## -వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 19 (జన సముద్రం న్యూస్):- ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో పలు గ్రామాల్లో ఏసిఎస్, డిసిఎంఎస్, ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ ప్రారంభించారు. సోమవారం ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని రైతులు లబ్ధిపొందాలన్నారు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాల్ పూర్, రోటిగూడ, పొనకల్, దేవునిగూడ, రేండ్లగూడ, మోర్రిగూడ, కవ్వాల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని పిఏసిఎస్ డీసీఎంఎస్ ఐకెపి ఆధ్వర్యంలో వడ్లను విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకూడదన్నారు. సన్నపు రకం వడ్లను రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్మినట్లయితే ఐదు వందల రూపాయలు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. పాలనలో ఉన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతుల శ్రేయస్సే, అభివృద్ధి సమస్యలు పరిష్కారం కొరకు పోరాడుతుందన్నారు.
చిరకాల ఆకాంక్ష జన్నారం మండల శివారు కిష్టాపూర్ గ్రామ సమీపాన ఐటిఐ కళాశాలను ఇరువై లక్షలతో నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య



కేంద్ర, గ్రామ గ్రామాన ఉప కేంద్రాలు ఉండేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ, నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమనోహర్రెడ్డి, ఎంపీడీఓ శశికళ, మండల వ్యవసాయశాఖ అధికారిణి సంగీత, పొనకల్, చింతగూడ పీఏసీఎస్ చైర్మన్లు అల్లం రవి, నాసాని రాజన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మిక్కిలినేని రాజశేఖర్, సీనియర్ నాయకులు ఎ సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, కరుణాకర్, ఫసిఉల్లా, పట్టణ అధ్యక్షుడు దుమాల రమేష్, సుధీర్ కుమార్, లక్ష్మీనారాయణ, ఇందయ్య, నందునాయక్, గంగాధర్, హజార్, షాకీర్, కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల నాయకులు,కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు




**- అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు**
**- ప్రజా సమస్యలు ఏవైనా మా వద్దకు తీసుకురండి**
**- ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్**

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 19
జనసముద్రం న్యూస్
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అంతఃకరణ శుద్ధితో చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలను కొందరు వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ధ్వజమెత్తారు మంగళవారం రోజు న ఆయన జన్నారం మండలంలోని గ్రామాలలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే ప్రజా పాలన రథసారథి లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఓరువలేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించబోమని వారు అన్నారు వాట్సప్ గ్రూపుల్లో వేరే ఏ ఇతర సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను తప్పుడుగా ప్రచారం చేస్తే సహించేది లేదని వారు అన్నారు ప్రతిపక్షంలో ఉన్న వారు కార్యకర్తలే గాని ఎవరైనా గాని సమస్యలు తమ వద్దకు తీసుకురావాలని వారు కోరారు అంతేగాని 11 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలు ఓర్వలేని నాయకులు కార్యకర్తలు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు అన్నారు ఇకపై ఎవరైనా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా గాని వేరే ఇతర వాక్యాల ద్వారా గ్రూప్ వాట్సప్ లలో పెట్టడం గాని జరిగితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల గ్రామాల నాయకులు అధికారులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన సోమరపు గండమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మరణించడం జరిగింది.నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక అవసరాల దృష్ట్యా మానవతాదృక్పథంతో ఆదుకున్న మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి మంగళవారం రోజున వారి కుటుంబసభ్యలకు రూ.5000/- వేల రూపాయలఆర్థికసాయాన్నిఅందజేశారు.
ఈ కార్యక్రమంలో చిన్నరావులపల్లి మాజీ ఎంపీటీసీ సోమరపు శారద చంద్రయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరిసాని రమేష్,సోమారపు యాదయ్య,స్వామి,



సతయ్య,అశోక్,మాహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి జిల్లా ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ప్రైవేట్ ఆస్పత్రులను ప్రోత్సహిస్తే చర్యలు:జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ల్యాబ్ టెక్నీషియన్ ప్రైవేట్ ల్యాబ్ కు టెస్టుల కోసం పంపించాడని ఆరోపణతో తనిఖీలు నిర్వహించామన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేదల కోసం వైద్యం ఎల్లప్పుడూ అందే విధంగాచర్యలుచేపడుతున్నామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు,ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు ఉంటాయన్నారు.

# బట్టల దుకాణంకు నిప్పు అంటించిన వ్యక్తికి 14రోజుల రిమాండ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో మూసి ఉన్న బట్టల దుకాణంను రాత్రి సమయంలో నిప్పు అంటించిన ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నాలుగు రోజుల క్రితం తేది:15వ తేదీ నాడు రాత్రి సమయంలో గాలిపెల్లి కనకయ్యకు చెందిన బట్టల గోదామును కోడూరి శ్రీనివాస్ అను వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు అంటించిన ఘటన పై గాలిపెల్లి కనుకయ్య తేదీ:16.11.2024 రోజున ఫిర్యాదు చేశాడు. అతనికి సుమారు ఐదు నుంచి ఆరు లక్షల వరకు నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కోడూరు శ్రీనివాస్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కై కోర్టుకు పంపించగా నిందితుడికి 14రోజుల రిమాండ్ విధించడం జరిగింది అని చొప్పదండి పోలీసు వారు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram